# ✦ ఎస్టీ గురుకులాల ఉపాధ్యాయుల సమ్మెబాట!

*Hyderabad* : తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమ్మె బాట పట్టాలని నిర్ణయించారు. ఒకట్రెండు రోజుల్లో సంస్థ చైర్మన్, మంత్రి చందూలాల్‌కు సమ్మె నోటీసు ఇవ్వనున్నట్లు తెలంగాణ ఉద్యోగ సంఘం నేత మామిడి నారాయణ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయులతో కలసి ఈ నెల 14 నుంచి సమ్మెలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం.